# <u>సాయంకాల సమయములో</u>

**రాగం:** మోహన
**తాళం:** ఏక తాళం **క్రియలు:** 4

**<u>పల్లవి:</u>** సాయంకాల సమయములో, సంధ్యా దీపారాధనలో
వచ్చును తల్లి మహాలక్ష్మి, వచ్చును తల్లి వరలక్ష్మి -2

**<u>చరణం 1:</u>** కాళ్లకు గజ్జెలు కట్టింది, మెడలో హారం వేసింది
పిలిచిన వెంటనే పలికింది, అడిగినదంతా ఇచ్చింది -2
మనమడిగినదంతా ఇచ్చింది

|| సాయంకాల ||

**<u>చరణం 2:</u>** ధనములనిచ్చును ధనలక్ష్మి, ధాన్యములిచ్చును ధాన్యలక్ష్మి
వరములనిచ్చును వరలక్ష్మి, సంతానమిచ్చును సంతానలక్ష్మి -2
ఆదిలక్ష్మి ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి గజలక్ష్మి
సంతానలక్ష్మి విజయలక్ష్మి, విద్యాలక్ష్మి ధనలక్ష్మి -2

|| సాయంకాల ||

**<u>చరణం 3:</u>** అందరు చేరి రారండి, జాజులు మల్లెలు తేరండి
దేవికి అర్పణ చేయండి, దేవి రూపమును చూడండి -2
శ్రీదేవి రూపమును చూడండి

|| సాయంకాల ||

**<u>చరణం 4:</u>** వజ్ర కిరీటం చూడండి, ముత్యాలహారం చూడండి
నాగాభరణం చూడండి, మంగళ రూపము కనరండి -2
దేవి మంగళ రూపము కనరండి

|| సాయంకాల ||

వచ్చును తల్లి మహాలక్ష్మి
వచ్చును తల్లి వరలక్ష్మి .... -2